


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

సంప్రదించు అవకాశం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 269 | ఏప్రిల్ 16 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# సబ్ రిజిస్ట్రార్ "ఆనంద్" "రామ నరసింహా"తోనే చేతులు దులుపుకుంటూరా..!?


సబ్ రిజిస్ట్రార్ "ఆనంద్ రామ నరసింహా"ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారనే ప్రచారం..!

- ఆనంద్ రామ నరసింహ ఒక న్యాయం వెంకట్ లాల్ కు ఒక్క న్యాయమా..?

నిబంధనలు అందరికీ వర్తించవా...?

- పోర్ట్ వరంగల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది..
- అప్పటి ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్లో ఏముంది..?
- ఖీలా వరంగల్ లో ఇంచార్జీ సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిసున్నా వెంకట్ లాల్ పై చర్యలు ఉండవా?
- విస్తృతంగా సాగుతున్న చర్చలు...
- సీనియర్ అసిస్టెంట్ పోర్ట్ వరంగల్ సబ్ రిజిస్టర్ పై జిల్లా రిజిస్టర్ కు అమితమైన ప్రేమ..!
- వందల కొద్దీ అక్రమ రిజిస్ట్రేషన్ల చేసిన వెంకట్ లాల్...!?
- వెంకట్ లాల్ పై ఉన్నతాధికారులు దృష్టి పెడితే అసలు బాగోతం బయటపడుతుంది..!
- జిల్లాలోనే అవినీతి అధికారిగా పోర్ట్ వరంగల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రచా


(మిగతా 2వ పేజీలో..)


## మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కేసీఆర్

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 15




భారత ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన (ఐవశ్రీఅఎఊఅశీఅ) బిల్లులపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

బుధవారం ఎర్రవెల్లి నివాసంలో పార్టీ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులతో భేటీ అయిన ఆయన.. జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని కేంద్రానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

మహిళా బిల్లుకు సంపూర్ణ మద్దతు

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని కేసీఆర్ ప్రకటించారు. "మేము అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ల కోసం తీర్మానం చేశాం. ఈ బిల్లుకు రాజ్యసభలో మా ఎంపీలు మద్దతు ఇస్తారు" అని ఆయన స్పష్టం చేశారు.


(మిగతా 2వ పేజీలో..)


## మహిళా రిజర్వేషన్‌కు మద్దతు తెలుపుతూ ప్రధానికి లేఖ రాసిన మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్

మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 15



నారీ శక్తి వందన అధినియమ్ చారిత్రాత్మక అమలుకు తీసుకున్న చొరవను హృదయపూర్వకంగా


(మిగతా 2వ పేజీలో..)


## డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్ అసత్య ప్రచారం: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు

మన దునియా,వరంగల్ జిల్లా:ఏప్రిల్ 15




నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలనే అసత్య ప్రచారానికి తెరలేపారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు విమర్శించారు. ఇవాళ (బుధవారం) వరంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు.


(మిగతా 2వ పేజీలో..)


## తెలంగాణలో పునర్విభజనతో కొత్త స్థానాలు.. రిజర్వేషన్లు ఇవే – ఈ సీట్ల కుదింపు..!!

మన దునియా,హైదరాబాద్: ఏప్రిల్ 15



తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారిపోనుంది. కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటుగా డీ లిమిటేషన్ అమలుకు సిద్ధమైంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుల ఆమోదం దిశగా కసరత్తు చేస్తోంది.తెలంగాణ సీఎం రేవంత్ నియోజకవర్గాల పెంపును వ్యతిరేకిస్తున్నారు. కాగా, కేంద్రం ఇప్పటికే 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజనకు సిద్ధమైంది. దీంతో.. కొత్తగా వచ్చే ఎంపీ స్థానాలు.. రిజర్వేషన్ల పైన దాదాపు స్పష్టత వచ్చింది. కేంద్రం 2029 ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లతో పాటుగా నియోజకవర్గాల పునర్విభజన అమలు చేసే విధంగా కేంద్రం కసరత్తు చేస్తోంది. 2029 లోనే ఈ కొత్త నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగేలా ప్లాన్ చేస్తున్నారు.


(మిగతా 2వ పేజీలో..)

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కేసీఆర్

**డీలిమిటేషన్‌పై 'దక్షిణాది' ఆందోళన**




నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఉంటే దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని తేల్చి చెప్పారు. ప్రస్తుతం లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24% ఎంపీ సీట్లు ఉన్నాయని, భవిష్యత్తులో సీట్లు పెంచినా ఈ శాతం తగ్గకుండా చూడాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. బిల్లులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని, అంతవరకు తొందరపడవద్దని పార్టీ నేతలకు కేసీఆర్ సూచించారు.

**పార్టీ కార్యక్రమాలపై చర్చ..**

రాజకీయ అంశాలతో పాటు పార్టీ సంస్థాగత కార్యక్రమాలపై కూడా కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ, అలాగే ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని కేటీఆర్, హరీష్ రావులను ఆదేశించారు.అభినందిస్తున్నట్లు తెలిపిన ప్రతిభా పాటిల్ ఈ చారిత్రాత్మక రాజ్యాంగ సవరణ, శాసనసభలలో మహిళలకు అధిక ప్రాతినిధ్యం మరియు భాగస్వామ్యాన్ని కల్పించడం ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక పరివర్తనాత్మక

## మహిళా రిజర్వేషన్‌కు మద్దతు తెలుపుతూ ప్రధానికి లేఖ రాసిన మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్

(మొదటి పేజీ తరువాయి)

అభినందిస్తున్నట్లు తెలిపిన ప్రతిభా పాటిల్ ఈ చారిత్రాత్మక రాజ్యాంగ సవరణ, శాసనసభలలో మహిళలకు అధిక ప్రాతినిధ్యం మరియు భాగస్వామ్యాన్ని కల్పించడం ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఒక పరివర్తనాత్మక ముందడుగును సూచిస్తుందని లేఖలో వెల్లడి....

## డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్ అసత్య ప్రచారం: రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

2011 జనాభా లెక్కలే ప్రామాణికం

నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. 'సీట్ల పెంపు అనేది 2011 జనాభా లెక్కల ఆధారంగానే జరుగుతుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావులేదు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టించేలా మాట్లాడుతూ రాజకీయం చేస్తున్నారు' అని ఆయన మండిపడ్డారు.

'హైబ్రిడ్ సిస్టమ్' ఒక వింత ప్రయోగం

సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 'హైబ్రిడ్ సిస్టమ్' అనే విధానం ప్రపంచంలోనే ఎక్కడా లేదని రాంచందర్‌రావు ఎద్దేవా చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, అవేవీ చట్టబద్ధమైనవి కావని ఆయన కొట్టిపారేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇండియా కూటమి, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని ధ్వజమెత్తారు.'నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ప్రచారంలో వాస్తవం లేదు. సీఎం రేవంత్ రెడ్డి తన బాధ్యతారాహిత్య వ్యాఖ్యలతో ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలి.' అని రాంచందర్‌రావు అన్నారు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ ప్రక్రియపై చర్చ జరుగుతున్న వేళ, రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు కేవలం కేంద్ర ప్రభుత్వంపై బురద చల్లడానికేనని రాంచందర్‌రావు విమర్శించారు. పునర్విభజన ప్రక్రియ చట్టప్రకారం పారదర్శకంగా జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు..




# తెలంగాణలో పునర్విభజనతో కొత్త స్థానాలు.. రిజర్వేషన్లు ఇవే – ఈ సీట్ల కుదింపు..!!

(మొదటి పేజీ తరువాయి)

కాగా.. మహిళా బిల్లుకు మద్దతు ఇస్తున్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ పార్టీ డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తోంది. కేంద్రం ప్రతిపాదించిన డీలిమేటషన్ తో తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 26కి చేరనుంది. కాగా.. 2011 జనాభా లెక్కల మేరకు నియోజకవర్గాల పెంపు జరగనుండటంతో.. కొత్త నియోజకవర్గాల పైన స్పష్టత వచ్చింది. ఈ లెక్క ప్రకారం రంగారెడ్డి ఉమ్మడి జిల్లా 52,96,741 జనాభాతో రాష్ట్రంలో మొదటిస్థానంలో.. ప్రస్తుతం మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి, సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గాలు పరిధిలో విస్తరించి ఉంది. వీటి పరిధులన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. అదే విధంగా రాష్ట్రంలో హైదరాబాద్, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్, భువనగిరి నియోజకవర్గాల పరిధిలో జనాభా అధికంగా ఉన్నారు. కాగా, దీనిని దృష్టిలో ఉంచుకుని వీటిని విభజించి కొత్తగా నాలుగు లోక్ సభ స్థానాలుగా పెంచే అవకాశం కనిపిస్తోంది. మల్కాజ్ గిరి దేశంలోనే అధికంగా ఓటర్లు ఉన్న నియోజకవర్గం కావటంతో ఇది రెండు స్థానాలుగా మారనుంది.

**డీలిమిటేషన్ తో మారనున్న రాజకీయ ముఖచిత్రం**

ఇక, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలు వేరుచేసి కొత్తగా మరో రెండు స్థానాలు ఏర్పాటు కానున్నాయి. అదే విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో కొత్తగా మరొక స్థానం ఏర్పాటు కానుంది. ఇక, మహబూబ్ నగర్ – నాగర్ కర్నూలు ను విభజించి మరో స్థానం ఏర్పాటు చేసే విధం గా కసరత్తు జరుగుతోంది. వరంగల్– ఖమ్మం– నల్గొండ జిల్లాల పరిధిలో మరో రెండు స్థానాలు రానున్నాయి. ఇక.. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందనుండటంతో.. రాష్ట్రంలో మహిళల కు 2029 ఎన్నికల నుంచి 9 స్థానాలు కేటాయించనున్నారు. అదే విధంగా అసెంబ్లీ స్థానాల్లోనూ మహిళలకు 55 స్థానాలు ఇవ్వాల్సి ఉంటుంది. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం తరువాత కేంద్రం డీ లిమిటేషన్ కమిటీ ఏర్పాటు చేయనుంది. అభిప్రాయ సేకరణ తరువాత.. కేంద్రానికి ఇచ్చే నివేదిక.. ప్రజాభిప్రాయం తీసుకున్న తరువాత ఈ కొత్త నియోజకవర్గాల పైన అధికారికంగా గెజిట్ విడుదల కానుంది. దీంతో.. ఈ డీలిమిటేషన్ పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.



## సబ్ రిజిస్ట్రార్ "ఆనంద్" "రామ నరసింహ"తోనే

# చేతులు దులుపుకుంటారా..!?

**మన దునియా,వరంగల్ జిల్లా:**

ఏప్రిల్ 15 గత ఆరు సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్ పంపిన సర్క్యులర్ లో ఏముంది..? ఆ సర్క్యులర్ లో ఉన్నావాటికి విరుద్ధంగా సబ్ రిజిస్ట్రార్ లు వ్యహారాలు నడుపుతున్నా పై స్థాయి అధికారులు ఎందుకు చర్యలకు సిద్దపడలేదు..? ఆ సర్క్యులర్ ఆదేశాల వల్ల ఎవరికి లాభం జరుగుతుందనేది పలు వర్గాల్లో చర్చలు సాగుతున్నాయి. వ్యవసాయ భూమి ఇంటి స్థలంగా మారిన తర్వాత అట్టి భూమిని ఆ వ్యక్తి అమ్ముకుంటే ప్రభుత్వానికి, రిజిస్ట్రేషన్ శాఖకు వచ్చే నష్టం ఏమిటనే ప్రశ్నలను స్థానికుల్లో వ్యక్తం అవుతున్నాయి. అప్పటి తెలంగాణ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల శాఖ 2020లో సర్క్యులర్ ను జారీ చేసింది. ఆ సర్కులర్ ఆధారంగా జిల్లాలో ఉండబడిన వాణిజ్య భూములను ఇంటి స్థలాలుగా రిజిస్ట్రేషన్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరగకుండా చూస్తున్నారనే వాదనలు ఉన్నాయి. అలాంటి సమయంలో సంబంధిత శాఖకు చెందిన జిల్లా స్థాయి అధికారులు సబ్ రిజిస్ట్రార్ ల మెడపై కత్తి పెట్టడం ఏమిటని కార్యాలయ వర్గాల్లో జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఆనంద్ రామ నరసింహ చేసిన విధంగానే పోర్ట్ వరంగల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా ఉన్న వెంకట్ లాల్ గత ఏడాది కాలంగా నాన్ లేఔట్ పాట్లను అక్రమ రిజిస్ట్రేషన్ల చేసి ప్రతి రిజిస్ట్రేషన్ కు ఒక రేటు పిక్స్ చేసే అందిన కాడికి దండుకుంటున్నాడానీ పోర్ట్ వరంగల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం లో ప్రచారం జరుగుతోంది అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసిన ఆనంద్ రామ నరసింహ లను ఉన్నత అధికారులు సస్పెండ్ చేశారు కదా మరి అదే విధంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన వెంకట్ లాల్ పై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని, నాన్ లేఔట్ పాట్లను రిజిస్ట్రేషన్ చేసినందుక్ పోర్ట్ వరంగల్ సబ్ రిజిస్టర్ వెంకట్ లాల్ పై తీసుకున్న చర్యలు ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలో ఉండబడిన సబ్ రిజిస్ట్రార్ ల వ్యవహారం పట్ల ప్రత్యేక దృష్టిలో సారించాల్సిన అవసరం ఉందని ఉన్నతాధికారులకు ప్రజలు సూచిస్తున్నారు. కేవలం సబ్ రిజిస్ట్రార్ "ఆనంద్ రామ నరసింహ"ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకునే వారికే పరిమితం కాకుండా పోర్ట్ వరంగల్ రిజిస్ట్రేషన్ కార్యాలయంను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందనేది గమనార్హం.

# ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

**మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 15:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నారు. బుధవారం సాయంత్రం ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్తారు. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాల వాదనకు జాతీయ స్థాయిలో బలం కూడగట్టేందుకు ఆయన చర్యలు చేపట్టారు. అలాగే ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులను సీఎం రేవంత్ సమన్వయం చేస్తున్న విషయం విదితమే. ఈ అంశంపై ఇప్పటికే ముఖ్యమంత్రులందరికి ఆయన లేఖలు రాశారు.హైబ్రిడ్ మోడల్ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారు. అందుకోసం ప్రధాని మోదీకి సీఎం రేవంత్ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనపై ఆసక్తి నెలకొంది. మరో వైపు రాజ్యసభ సభ్యుడిగా వేం నరేందర్ రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు.

**సీఎంతో భేటీ కానున్న టీపీసీసీ..**

సీఎం రేవంత్ రెడ్డితో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమావేశం కానున్నారు. బుధవారం ఉదయం 11.00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో ఈ భేటీ జరగనుంది. ఆ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ హాజరుకానున్నారు. పార్టీలో ప్రస్తుతం నెలకున్న పరిస్థితులతోపాటు నామినేటెడ్ పోస్టులపై సీఎం రేవంత్‌తో వారు చర్చిస్తారు. అలాగే రాష్ట్రంలో ఎమ్మెల్యేల అసంతృప్తి, మంత్రులపై వస్తున్న ఆరోపణలపై ఈ సందర్భంగా చర్చించే అవకాశం ఉందని సమాచారం. డీలిమిటేషన్ గురించి పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ భేటీలో వీరు చర్చిస్తారనే ప్రచారం సాగుతుంది..



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం



# వాజేడులో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం

**మన దునియా, వాజేడు,,ఏప్రిల్ 15**

ములుగు జిల్లా వాజేడు మండలంలో గిరిజన విద్యార్థి నవ్య జ్ఞాపికకు ఎం బీ బీ ఎస్ చదువు మధ్యలోనే మానేసిన పరిస్థితి ఎదుర్కొంటున్న సమయంలో బిఆర్ఎస్ పార్టీ సోర్వతో గిరిజన విద్యార్థికి ఒక లక్ష యాభై వేలు ఆర్థిక సహాయాన్ని అందించింది తల్లడి శేషయ్య యశోద దంపతుల కుమార్తె అయిన నవ్య జ్ఞాపిక కరీంనగర్ లోని సెల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది ఆర్థిక స్తోమత లేక చదువు నిలిచిపోయే పరిస్థితి నెలకొనడంతో విషయం తెలుసుకున్న వాజేడు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పెనుమల్ల రామకృష్ణారెడ్డి మాజీ నూగురు మార్కెట్ కమిటీ చైర్మన్ బోధెబోయిన బుచ్చయ్య జిల్లా నాయకులకు వివరించారు వెంటనే స్పందించిన జిల్లా నాయకులు గూడపర్తి నరసింహమూర్తి ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సహాయం ఏర్పాటు చేశారు బుధవారం తెలంగాణ రాష్ట్ర మాజీ జల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ చేతుల మీదుగా విద్యార్థిని తల్లిదండ్రులకు సహాయం అందజేశారు సకాలంలో అందిన ఈ సహాయం వల్ల చదువు కొనసాగించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ విద్యార్థిని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేసి పార్టీ నాయకులకు



కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వాజేడు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు నిజాముద్దీన్ పార్టీ సీనియర్ నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు పాయం జానకి రమణ ముడంబ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# టీజీఆర్జేసీ సెట్ దరఖాస్తుకు నేడే ఆఖరు..

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 15**

తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ, కేజీబీవీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే టీజీఆర్జేసీ సెట్ దరఖాస్తుల గడువు బుధవారంతో ముగియనున్నదని సంస్థ కార్యదర్శి రమణకుమార్ ప్రకటనలో తెలిపారు.ఇప్పటి వరకు 60వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, ఆసక్తి గల వారు బుధవారంలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

**బడుల్లో భద్రతకు చర్యలు తీసుకోండి: విద్యాశాఖ**

హైదరాబాద్ : వేసవి సెలవుల్లో బడుల్లో భద్రతకు తగు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ సూచించింది. ఆస్తులు, సామగ్రిని సురక్షితంగా ఉంచేందుకు కీలక ఆదేశాలిచ్చింది. బడుల్లో కంప్యూటర్లు, ప్రింటర్లు, అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, మ్యూజికల్, స్పోర్ట్స్, ఇన్‌స్ట్రుమెంట్లు, ఫర్నీచర్, మధ్యాహ్న భోజన వస్తు సామగ్రిలున్నాయి. వీటి రక్షణకు తగు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కీలక సూచనలు చేసింది. ఎంఈవో, డీఈవోల నంబర్లు ప్రదర్శించాలని, స్థానిక, పెట్రోలింగ్ పోలీసుల సహకారం, స్థానిక యువత, ఎన్జీవోల భాగస్వామ్యంతో పర్యవేక్షణ పెంచాలని సూచించింది.

**టెట్ అర్హత మార్కులు తగ్గించాలి: పీటీఏ టీజీ**

హైదరాబాద్, ఏప్రిల్ 15 : టెట్ అర్హత మార్కులు తగ్గించాలన్న



విజ్ఞప్తులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం తమకు తీవ్ర నిరాశ కలిగించిందని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (పీటీఏ టీజీ) అభిప్రాయపడింది. ఇన్ సర్వీస్ టీచర్లకు మార్కులు తగ్గించకపోవడం బాధాకరమని సంఘం అధ్యక్షుడు కే మల్లికార్జున్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే శారద, అదనపు సెక్రటరీ జనరల్ మేడే దేవదాస్ ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ టీచర్ల సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకుని, ఏడాదికి ఒక మార్కు చొప్పున వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అమర్‌నాథ్ యాత్ర రిజిస్ట్రేషన్ షురూ.. వీరు మాత్రమే అర్హులు !

**మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 15**

భారతదేశంలో అత్యంత పవిత్రమైన యాత్రలలో ఒకటైన అమర్‌నాథ్ యాత్ర 2026కు సంబంధించిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 15వ తేదీ నుంచి ప్రారంభం కానుంది.ఈ ఏడాది జూలై 3వ తేదీన ప్రారంభమయ్యే ఈ యాత్ర ఆగస్టు 28వ తేదీన ముగుస్తుంది. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఏకంగా 57 రోజుల పాటు యాత్ర సుదీర్ఘంగా సాగనుంది. మంచు శివలింగ దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో సవాలుతో కూడిన ఈ యాత్రలో పాల్గొంటారు. భక్తులు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 550కి పైగా బ్యాంక్ శాఖల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ తదితర బ్యాంకుల వద్ద ఈ ప్రక్రియ అందుబాటులో ఉంటుంది. అలాగే, శైన్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ప్రతి భక్తుడికి ఆరోగ్య ధృవీకరణ పత్రం తప్పనిసరి. భక్తుల భద్రత కోసం ఆర్‌ఎఫ్ఐడీ ట్రాకింగ్ వ్యవస్థతో పాటుగా ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా అందిస్తున్నారు.

రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం

ముందుగా శ్రీ అమర్‌నాథ్ జీ శ్రైన్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి లేదా సమీపంలోని ఎంపిక చేసిన బ్యాంక్ శాఖకు వెళ్లాలి.

దరఖాస్తు ఫామ్ నింపి అందులో అడిగిన వ్యక్తిగత వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి.

పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, సరైన గుర్తింపు కార్డు జత చేయాలి.

ఏప్రిల్ 8వ తేదీ తర్వాత గుర్తింపు పొందిన వైద్యుల నుంచి తీసుకున్న కచ్చితమైన ఆరోగ్య ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుదారులు వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫామ్ నింపి, పత్రాలను అప్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి.

ఆఫ్‌లైన్‌లో అయితే బ్యాంకులో నేరుగా ఫీజు చెల్లించి రశీదు పొందాలి.

దరఖాస్తు విజయవంతమైన తర్వాత భక్తులకు సిస్టమ్ జనరేటెడ్ యాత్రా



పర్మిట్ జారీ అవుతుంది. అందులో యాత్ర తేదీ, ఎంచుకున్న మార్గం తదితర వివరాలు ఉంటాయి.

అర్హతలు, వసతుల వివరాలు

అమర్‌నాథ్ యాత్ర చాలా ఎత్తులో కష్టతరమైన వాతావరణంలో సాగుతుంది కాబట్టి కఠినమైన ఆరోగ్య నిబంధనలు అమలు చేస్తున్నారు. 13 నుంచి 70 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారు మాత్రమే ఈ యాత్రకు అర్హులు. ఆరు వారాలకు పైబడిన గర్భిణీ స్త్రీలకు అనుమతి లేదు. భక్తుల ప్రయాణం కోసం పహల్గామ్, బల్తాల్ అనే రెండు ప్రధాన మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఎంచుకున్న మార్గం ఆధారంగా రోజువారీ కోటా ప్రకారం ముందు వచ్చిన వారికి ముందు అనే పద్ధతిలో బుకింగ్స్ కేటాయిస్తారు. ప్రయాణ తేదీకి ఏడు రోజుల ముందు ఆయా స్లాట్స్ మూసుకుపోతాయి కాబట్టి భక్తులు త్వరగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవడం మంచిది. ఈ ఏడాది బల్తాల్ మార్గంలో మెరుగైన విద్యుత్ దీపాలు, మంచి నడక మార్గాలతో పాటుగా గుర్రాలు, పల్లకీలు, పోర్టర్ల కోసం ముందస్తు బుకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారు. అనుకోని విపత్తులు ఎదురైతే కాపాడేందుకు ప్రత్యేక రెస్క్యూ బృందాలను కూడా సిద్ధం చేశారు.

# యంగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత



**ఖానాపూర్ ఆర్సీ మన దునియా (ప్రతినిధి శరత్) ఏప్రిల్ :15**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కామన్ పల్లి గ్రామంలో యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు తమ ఉదారతను చాటుకున్నారు.ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామానికి చెందిన కామెర గంగవ్వ కుటుంబాన్ని పరామర్శించి,వారికి ఆర్థికంగా అండగా నిలిచారు.వివరాల్లోకి వెళ్తే..గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న కామెర గంగవ్వ చికిత్స పొందుతూ కన్నుమూశారు.పేద కుటుంబానికి చెందిన వారు కావడంతో,అంత్యక్రియలు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబం ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకున్న యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు తక్షణమే స్పందించారు.సభ్యులందరూ కలిసి 5,000 రూపాయల నగదును బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ..“గ్రామంలో ఏ కుటుంబానికి కష్టం వచ్చినా తమ వంతు సహాయం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటామని,గంగవ్వ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని“ ఆవేదన వ్యక్తం చేశారు.కష్టకాలంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన యువకుల చొరవను గ్రామస్తులు మరియు స్థానిక నాయకులు అభినందించారు.తోటివారికి సహాయం చేయడంలో యువత చూపుతున్న ఈ ఉత్సాహం అందరికీ ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గం రాజన్న,సభ్యులు జునుగురు శ్రీనివాస్,గడ్డి చంద్రశేఖర్,జునుగురు చంద్రశేఖర్,జునుగురు గణేష్,కామెర దినేష్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చదువు భవిష్యత్ కు మార్గదర్శి

**జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న**

**ఘనంగా సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం...**



**మన దునియా,వరంగల్:ఏప్రిల్ 15**

చదువు భవిష్యత్ కు మార్గదర్శియే కాక సమాజాన్ని మార్చే శక్తినిస్తుందని జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న అన్నారు. వరంగల్ హంటర్ రోడ్లోని తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో బుధవారం ఎం.ఏ తెలుగు కోర్సు మొదటి బ్యాచ్ చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు కళల పట్ల అవగాహన పెంచుకోవాలని, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఎం.ఏ తెలుగు మొదటి సంవత్సరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆమేర్ అలీఖాన్, పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ చూరేపల్లి రవి కుమార్, అబ్బు గోపాల్ రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ డాక్టర్ గంపా సతీష్, బుకేబేరర్ సిద్ధోజు సునంద, గెస్ట్ ఫ్యాకల్టీ డాక్టర్ ఎన్ రాజు, డాక్టర్ సునీత, రవీందర్, సిబ్బంది అంజనేయులు, ఆశోక్, సులోచన, పరిశోధకులు సోనబోయిన సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామీణ పేదలకు ఐదు రూపాయలకే భోజనం!

**మన దునియా,అమరావతి:ఏప్రిల్ 15**

పట్టణాల్లో రోజు లక్షల మంది పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ ఇప్పుడు గ్రామీణ ప్రాంతా ల్లోనూ అందుబాటులోకి రానున్నాయి,ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు,అమరావతితో పాటు.. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 62 అన్న క్యాంటీన్లను సీఎం చంద్రబాబు, ఈరోజు వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ఈ అన్న క్యాంటీన్లను ప్రభు త్వం అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం విదితమే కాగా.. ఇప్పటి వరకు సిటీలు, పట్టణాలకు పరిమితమైన ఈ అన్న క్యాంటీన్లు.. ఇప్పుడు గ్రామాల్లో కూడా అందు బాటులోకి వస్తున్నాయి.. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో సీఎం చంద్ర బాబు అమరావతికి చేరు కోనున్నారు. అనంతరం అక్కడి అన్న క్యాంటీన్‌ను సందర్శించి పేదలతో కలిసి భోజనం చేయనున్నారు.

మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

# సంత సరే, భద్రత ఎక్కడ...?

**ప్రధాన రహదారిపై సంత నిర్వహణతో ప్రజల్లో ఆందోళన**

**గ్రానైట్ లారీల రాకపోకలతో ప్రమాద భయం**

**వెంటనే ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని గ్రామస్థుల డిమాండ్**





**మన దునియా ప్రతినిధి, కమలాపూర్**

కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో ప్రజలకు సౌకర్యంగా ఉండేలా ప్రతి గురువారం కూరగాయల సంతను సర్పంచ్ చొరవతో నిర్వహిస్తున్నారు. గ్రామస్థులు తమ అవసరాలకు కావాల్సిన కూరగాయలు, పండ్లు ఒకేచోట లభించడంతో ఈ సంతకు మంచి స్పందన లభిస్తోంది.అయితే ఈ సంతను ప్రధాన రహదారి పైనే నిర్వహించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంత రోజు వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా వంగపల్లి గ్రామం నుంచి తరచుగా వెళ్లే భారీ గ్రానైట్ లారీలు పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మారుస్తున్నాయి.సంతకు వచ్చే పిల్లలు, మహిళలు, వృద్ధులు కొనుగోళ్లు చేస్తుండగా పక్కనే భారీ వాహనాలు వేగంగా వెళ్లడం గ్రామస్థుల్లో భయాందోళన కలిగిస్తోంది. చిన్నపాటి నిర్లక్ష్యం జరిగినా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజల అభిప్రాయం ప్రకారం సంతను ప్రధాన రహదారి నుంచి దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశానికి మార్చడం లేదా సంత జరిగే సమయాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడం అత్యవసరమని చెబుతున్నారు. ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించడం గ్రామ పాలకవర్గం బాధ్యత అని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు.

# విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల నిరవధిక సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంపూర్ణ మద్దతు

**మన దునియా,యాదాద్రి భువనగిరి జిల్లా: ఏప్రిల్ 15**

యాదాద్రి భువనగిరి జిల్లా: తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న కార్మికులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు పూర్తి స్థాయి మద్దతు ప్రకటించారు.యాదాద్రి భువనగిరి జిల్లా డివిజన్ కార్యాలయం ముందు విద్యుత్ ఆర్టిసన్ కార్మికులు తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేపట్టారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పాటు అయి రెండు సంవత్సరాలు గడిచినా అమలు చేయకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న గారు మాట్లాడుతూ, విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని పేర్కొన్నారు. ఈ సమస్యపై తాను పలుమార్లు "మార్నింగ్ న్యూస్" వేదికగా మాట్లాడినట్టు, అలాగే శాసన మండలిలో కూడా ప్రస్తావించినట్టు గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారిని నేరుగా కలిసి సమస్య వివరించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.ప్రభుత్వం మెడలు వంచాలంటే సమిష్టిగా పోరాటం చేయాల్సిందేనని, కార్మికుల ప్రతి ఉద్యమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. రాబోయే బీసీ ప్రభుత్వంలో విద్యుత్ ఆర్టిసన్ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించే బాధ్యత తనదేనని భరోసా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్థానిక నాయకులు, కార్మిక సంఘ ప్రతినిధులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఆఫీస్, జూబ్లిహిల్స్, హైదరాబాద్.

- **వడదెబ్బ బాధితులకు సత్వరమే చికిత్స**
- **ప్రతి హాస్పిటల్‌లో ప్రత్యేకంగా ఒక బృందం**
- **ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**
- **వేసవి నేపథ్యంలో హాస్పిటళ్లలో ప్రత్యేక ఏర్పాట్లు**
- **అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్లు, ఏసీల ఏర్పాటు**
- **అన్ని వార్డులు, వెయిటింగ్ ఏరియాలో మంచినీటి సౌకర్యం**
- **అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు**

**మన దునియా,హైదరాబాద్:ఏప్రిల్ 15**

రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లలో తాగు నీటి సౌకర్యం, అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్ల ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు, వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు హాస్పిటళ్లలో ప్రత్యేక ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఉన్నతాధికారులతో మంత్రి బుధవారం సమీక్ష చేశారు. హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ, డాక్టర్ గౌరవ్ ఉప్పల్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎండా కాలం నేపథ్యంలో వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు తీసుకుంటున్న చర్యలను, హాస్పిటళ్లలో అవుట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ల కోసం చేసిన ఏర్పాట్లను అధికారులు మంత్రికి వివరించారు. వడ దెబ్బ బాధితులకు తక్షణమే చికిత్స అందించేందుకు అన్ని హాస్పిటల్స్‌లో ఇప్పటికే ఏర్పాట్లు చేశామని, అవసరమైన మెడిసిన్, ఓఆర్ఎస్ వంటివి అందుబాటులో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు, వారి అటెండెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి తాగు నీరు అందుబాటులో ఉంచాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. పెద్ద హాస్పిటల్స్‌లో ప్రతి బ్లాక్‌లో, ప్రతి ఫ్లోర్‌లో డ్రింకింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్ ఆవరణలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నందున ఉక్కపోత సమస్య ఎక్కువ అవుతున్నదని, ఈ నేపథ్యంలో అవుట్ పేషెంట్లకు, ఇన్‌పేషెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి, డాక్టర్లకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐసీయూలు, అవసరమైన ఇతర వార్డుల్లో ఏసీలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు రిపేర్ ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు. అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలన్నారు.

అవగాహనతోనే నివారణ సాధ్యం

వడ దెబ్బ నివారణ కోసం తీసుకుంటున్న చర్యలపై మంత్రి ఆరా తీశారు. వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్, బస్ స్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాలను ఎంపిక చేసుకుని అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. సామాజిక మాద్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన కంటెంట్‌ను రూపొందించి, ప్రజలకు చేరవేయాలన్నారు. ప్రతి సంవత్సరం ఉపాధి హామి కూలీలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కార్మికులు వడ దెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని అవగాహన కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. పట్టణాల్లో ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, ఇతర గిగ్ వర్కర్లకు వడ దెబ్బపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.

**ఎమర్జన్సీలో డెడికేటెడ్ టీమ్ ఉండాలి:**



వడ దెబ్బతో అనారోగ్యం పాలైన వారికి చికిత్స అందించేందుకు ఒక బృందాన్ని హాస్పిటల్ ఎమర్జన్సీ ఏరియాలో సిద్ధంగా ఉంచాలని మంత్రి సూచించారు. పేషెంట్ వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించేలా ఈ బృందంలోని సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అవసరమైన మెడిసిన్ కూడా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

జనరేటర్లు సిద్ధంగా ఉండాలి

వేసవి కాలంలో గాలిదుమారాలు, ఈదురు గాలులు, అకాల వర్షాల వలన విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉంటుందని, ఇలాంటి సమయాల్లో పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా వెంటనే జనరేటర్లు ఆన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాదాపు అన్ని హాస్పిటల్స్‌లో జనరేటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. అయితే, వెంటనే వాటి పనితీరును పరిశీలించాలని, అవసరమైన చోట రిపేర్లు, మెయింటనన్స్ చేయించాలని మంత్రి ఆదేశించారు.

అగ్ని ప్రమాదాల ముప్పు

వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే ముప్పు ఎక్కువగా ఉంటుందని అధికారులను మంత్రి అప్రమత్తం చేశారు. అన్ని హాస్పిటల్స్‌లో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, ఈ నేపథ్యంలో అన్ని హాస్పిటల్స్‌లో పవర్ కేబుల్స్‌ను వెంటనే చెక్ చేయించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట పాత వైర్ల స్థానంలో, కొత్త వైరింగ్ చేయించాలని సూచించారు. హాస్పిటళ్ల లోపల, బయట గుట్కా నమలడం, స్మోకింగ్, డ్రింకింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని మంత్రి ఆదేశించారు. అన్ని హాస్పిటల్స్‌లో ఫైర్ అలార్మ్, స్మోక్ట్ డిటెక్టర్స్ మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. మంటలను ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో, లేవో? చూడాలని.. వాటి ఎక్స్‌పైరీ గడువు తేదీలను సైతం చెక్ చేయాలని ఆదేశించారు. మంటలు ఆర్పే యంత్రాల వినియోగంపై హాస్పిటల్ సిబ్బంది, సెక్యూరిటీకి మరోసారి శిక్షణ ఇవ్వాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఫైర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమీపంలోని ఫైర్ స్టేషన్ అధికారులతో, హాస్పిటల్ అధికారులు సమన్వయం చేసుకోవాలని, ఫైర్ సేఫ్టీ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.

**బాధితులకు అండగా ఉండండి.. ప్రజలకు మంత్రి విజ్ఞప్తి:**

ఎండలు ముదురుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. పిల్లలు, వృద్దులు, గర్భిణుల విషయంలో కుటుంబ సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లినప్పుడు ఎండదెబ్బ బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగు నీరు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని, ఎక్కువసేపు ఎండలో ఉండకూడదని సూచించారు. ఒకవేళ ఏదైనా ఇబ్బంది కలిగితే తక్షణమే సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు వెళ్లాలన్నారు. తమ చుట్టూ ఉన్నవారిలో ఎవరికైనా వడ దెబ్బ తగిలితే, వెంటనే సమీపంలోని హాస్పిటల్‌కు బాధితున్ని తరలించాలని, 108 అంబులెన్స్‌కు సమాచారం చేరవేయాలని మంత్రి ప్రజలను కోరారు.

# పాటలు తప్ప.. స్కామ్‌లు తెలియవు : సింగర్ మంగ్లీ

**మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 15:**

తనపై వస్తున్న ఆరోపణల కారణంగా చాలా నగిలిపోతున్నానని, తనకు పాటలు తప్ప.. స్కామ్‌లు తెలియవని సింగర్ మంగ్లీ అన్నారు. విచారణ చేసుకోవాలని.. తాను తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షకైనా రెడీగా ఉన్నానని చెప్పారు. బుధవారం మంగ్లీ మీడియాతో మాట్లాడుతూ.. 'పేదరికం నుంచి వచ్చాను. డబ్బు విలువ నాకు తెలుసు. నెల రోజులుగా నా ప్రోగ్రామ్‌లు, రికార్డింగ్స్ వదులుకున్నా. ప్రజల్లోకి తప్పుగా వెళ్తోంది. బాధితులకు నేను అండగా ఉంటా. మధు నాయక్, హిమాకాంత్ రెడ్డి, రామావత్ మధు, సిద్ధు, సుబ్బారావుపై డీజీపీకి ఫిర్యాదు చేశాను' అని అన్నారు.మంగ్లీ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. 'నేరగాళ్లే బాధితుల రూపంలో పోలీస్ స్టేషన్‌కి వస్తున్నారు. అసలు స్కామ్ చేసిన వాళ్లే మీడియా ముందుకు వచ్చి బాధితులుగా మాట్లాడుతున్నారు. సుభాక్షేత్ర బిజినెస్ అనే పేరుతో కంపెనీ ఏర్పాటు చేసి.. దానికి ఎండీగా ఉన్నది మధు. ప్రస్తుతం బాధితుడిగా మీడియాతో మాట్లాడుతున్న హిమాకాంత్ రెడ్డి ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నాడు. ఈ స్కామ్‌కి మంగ్లీకి ఎలాంటి సంబంధం లేదు' అని అన్నారు..



# నారి శక్తి బిల్లు పై బీజేపీ సానుకులం...







**కాంగ్రెస్ వారసత్వ పార్టీ... బానిసల పార్టీ..**

**పార్లమెంటులో .. మహిళా బిల్లును పాస్ చేస్తాం..**

**మాజీ ఎంపీ సీతారాం నాయక్ ఇంట్లో... తేనేటి విందు హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు....**

**రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన బిజెపి ప్రముఖులు..**

**మన దునియా,హనుమకొండ: ఏప్రిల్ 15**

పార్లమెంటులో బిజెపి బిల్లును ప్రవేశపెట్టి.. నారి శక్తికి మద్దతు ప్రకటిస్తున్నామని, బిజెపి పార్టీ మహిళలపై గౌరవాన్ని చాటుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు. బుధవారము బిజెపి రాష్ట్ర అధ్యక్షులు హనుమకొండలోని ప్రశాంత్ నగర్ లో మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ గృహం లో రాష్ట్ర అధ్యక్షులు కి తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఇంటికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులను తారికి కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛం అందించే శాలువాతో ఘనంగా సత్కరించారు. పలువురు బిజెపి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... మహిళా బిల్లు 33 సదం పార్లమెంట్లో అమలు చేయడం జరుగుతుందని, డిలీమీటషన్ భాగంగా... నియోజకవర్గాల పెంపు బిల్లు పాస్ అవుతుందని, కాంగ్రెస్ పార్టీ వారసత్వ పార్టీ అని, అది బానిసల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ప్రేమేందర్ రెడ్డి, రావు పద్మ రెడ్డి, కళ్యాణ్ నాయక్, వల్లాల వెంకటరమణ,అజ్మీర కృష్ణవేణి నాయక్, కార్గిల్ రాంబాబు రజనీకాంత్,నాను నాయక్, రాజు నాయక్, శంకర్ నాయక్, కార్పొరేటర్ అభినవ భాస్కర్, రిత్విక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిపై తీవ్ర దాడి

**షాద్ నగర్ నియోజకవర్గం ఎదిర గ్రామంలో సంఘటన**

**పొలంలోని కొట్టం వద్ద అవమానియ రీతిలో ఘటన**

**పొలం వద్ద కాళ్లు చేతులు కట్టేసి ఘాతుకం**

**దళితురాలు శోభమ్మకు తీవ్ర గాయాలు**

**చనిపోయిందని భావించి గ్రామం వద్ద శోభమ్మను పడేసిన దృశ్యం**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**

**దాడికి పాల్పడ్డది మైలారం బందయ్య వడ్డే అశోక్ గోడుగోని పల్లి మొగులయ్య**

**మైలారం బందయ్య పై కేసు నమోదు చేసిన ఎస్ఐ విజయ్**

**ఇది అత్యంత దారుణం - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు**



మన దునియా,రంగారెడ్డి జిల్లా షాద్ నగర్,ఎదిర: ఏప్రిల్ 15

ఓ దళిత మహిళను అర్ధరాత్రి పశువుల కొట్టంలో బంధించి

విచక్షణారహితంగా కొట్టి తీవ్రంగా దాడి చేసి గాయాలపాలు చేసిన ఘటన సంచలనం సృష్టిస్తుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జిల్లేడు చౌదరి గూడ మండలం పరిధిలోని ఎదిర గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎదిరా

**గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు**

శోభమ్మను అదే గ్రామానికి చెందిన మైలారం బందయ్య, వడ్డే అశోక్, గోడుగోని పల్లి మొగులయ్య విచక్షణ రహితంగా దాడి చేసినట్లు బాధితులు హలో షాద్ నగర్ కేపి మీడియాకు తెలిపారు. ఎదిర గ్రామానికి చెందిన మైలారం అంజయ్యకు శోభమ్మకు మధ్య సంబంధం ఉందని ఆరోపిస్తూ అనుమానిస్తూ అంజయ్య కుమారుడు మైలారం బందయ్య మరో ఇద్దరితో కలిసి పథకం ప్రకారం శోభమ్మపై నిన్న అర్ధ రాత్రి దాటిన తర్వాత దాడికి తెగబడ్డారు. పశువుల కొట్టం వద్ద శోభమ్మను రావాలని పిలిచిన మైలారం అంజయ్య అక్కడ లేకపోగా అతని కుమారుడు మైలారం బందయ్య, వడ్డే అశోక్, మొగులయ్య ముగ్గురు సంఘటన స్థలంలో ఉన్నారు. అర్ధరాత్రి వేళ ఆమెను బలవంతంగా కాళ్లు చేతులు కట్టేసి నేలపై పోర్లించి మరి కొట్టారు. శోభమ్మ తీవ్ర గాయాలు చూస్తే విషయం అర్థమవుతుంది. అర్ధరాత్రి సమయంలో మహిళను వ్యవసాయ పొలం వద్దకు పిలిచి చేతులు కాళ్లు కట్టేసి విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆమె తీవ్ర గాయాల పాలైంది. దెబ్బలకు తాళలేక స్పృహ కోల్పోవడంతో ఆమె చనిపోయిందని భావించి గ్రామంలో వాటర్ ట్యాంకు సమీపంలో ఆమెను పడేశారు. మళ్లీ కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి అక్కడ శవం ఉంది తీసుకుపోవాలని సూచించినట్లు బాధితులు తెలిపారు. విపరీతమైన దాడికి గురి కావడంతో ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతున్నట్లు బాధితులు తెలిపారు.

**బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశా.. ఎస్సై విజయ్**

బాధితుల ఫిర్యాదుతో ఈ సంఘటనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందని చౌదరిగుడా మండల సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మైలారం బందయ్య పై మాత్రమే కేసు నమోదు చేశామని విచారణ జరిపి ఈ కేసు కు సంబంధం ఉన్న వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మైలారం అంజయ్య పొలం వద్దకు పిలవడంతో శోభమ్మ వెళ్లిందని అక్కడ వెళ్లాక ఆయన కుమారుడు మైలారం బందయ్య బలవంతంగా ఆమెపై కాళ్లు చేతులు కట్టి దాడికి పాల్పడినట్లు ఎస్సై విజయ్ తెలి. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**అత్యంత దారుణం - కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు**

ఎదిర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శోభపై మైలారం బందయ్య తదితర వ్యక్తులు పథకం ప్రకారం దాడి చేయడం అన్యాయమని, ఒక దళితురాలిపై అవమానియ పద్ధతిలో చేతులు కాళ్లు కట్టి హింసించి చనిపోయిందని భావించి ఆమెను గ్రామంలో పడేయడం సభ్య సమాజం తలదించుకునే చర్యని రాజు ఖండించారు. దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలకు రక్షణ లేకపోతే సిగ్గుచేటని వెంటనే ఈ ఘాతుకానికి పాల్పడిన మైలారం అంజయ్య, మైలారం బంధయ్య, వడ్డే అశోక్, మొగులయ్య తదితరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రాజు డిమాండ్ చేశారు. ఈ చర్యను తాము ఉపేక్షించమని తెలిపారు. శోభపై వ్యక్తిగత విషయాలు ఆరోపణలు తదితర విషయాలను పక్కన పెడితే ఒక మహిళను అత్యంత పాషవీకంగా దాడి చేయడం మాత్రం తగదని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించిన విధంగా అందరిపై ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని కఠినంగా శిక్షించాలని లేకపోతే పోలీస్ స్టేషన్ ముందు న్యాయం కోసం బయట ఇస్తానని హెచ్చరించారు..

# పైలెట్ రోహిత్ రెడ్డి మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సంచలనం




**మన దునియా,హైదరాబాద్, ఏప్రిల్ 15**

మొయినాబాద్ డ్రగ్స్ కేసు విచారణలో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. తాజాగా, ఈ కేసులో కేదార్ అనే వ్యక్తి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. గత ఏడాది దుబాయ్‌లో డ్రగ్స్ ఓవర్ డోస్ కారణంగా మరణించిన కేదార్‌తో పైలట్ రోహిత్ రెడ్డి సోదరులకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, కేదార్‌కు మధ్య భారీ ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో తేలింది. ముఖ్యంగా రోహిత్, రితేష్ బ్యాంక్ ఖాతా నుంచి కేదార్‌కు రూ.25 లక్షలు బదిలీ అయినట్లు పోలీసులు పక్కా ఆధారాలు సేకరించారు. ఈ ఆర్థిక లావాదేవీల గురించి రోహిత్ రెడ్డి, రితేష్‌ని ప్రశ్నించగా ఇద్దరూ పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని, వారు విచారణకు సహకరించడం లేదని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. మరిన్ని విషయాలు రాబట్టడానికి కస్టడీని పొడిగించాల్సిన అవసరం ఉందని పోలీసులు తమ నివేదికలో స్పష్టం చేశారు..

# కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నాం: ఎంపీ మల్లు రవి



**మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 15**

సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఎంపీ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. సీఎంను నోరుమూసుకుని కూర్చోమంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అహంకారపూరిత మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం అంటే కిషన్ రెడ్డికి విలువ లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చెప్పిన మాటలను కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. మహిళా రిజర్వేషన్‌తో పాటు బీసీలకు కూడా రిజర్వేషన్ పెట్టాలని ఎంపీ డిమాండ్ చేశారు. భారతదేశం ఐక్యంగా ఉండాలని ఇద్దరు కాంగ్రెస్ ప్రధాన మంత్రులు ప్రాణత్యాగం చేశారని ఎంపీ గుర్తుచేశారు. భారతదేశం పట్ల కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఎంపీ హెచ్చరించారు. పార్లమెంట్‌లో తమ గళం వినిపిస్తామన్నారు. ఇలానే జరిగితే తెలంగాణ ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ఆమోదం పొందాలంటే టూ థర్డ్ మెజారిటీ కావాలని ఎంపీ మల్లు రవి వెల్లడించారు..

# వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# ఫస్ట్ నైట్ రోజు భర్తకు దిమ్మతిరిగే ట్విస్ట్ ఇచ్చిన భార్య.. బెడ్‌రూమ్‌లోకి వెళ్లగానే..

**మన దునియా,న్యూఢిల్లీ:ఏప్రిల్ 15**



దేశ రాజధాని ఢిల్లీలో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. పెళ్లయిన మొదటి రాత్రే వధువు తన భర్తకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. ఫస్ట్ నైట్ రోజు రాత్రి గదిలోకి వచ్చిన భర్తకు పెళ్లి కూతురు ఒక కండీషన్ పెట్టింది. తనను ముట్టుకోవాలి అంటే రూ. 90లక్షల ఇవ్వాలని చెప్పింది. అది విన్న పెళ్లి కొడుకు ఒక్కసారిగా కంగుతిన్నాడు. ఇందుకు సంబంధించిన స్టోరీ ప్రస్తుతం సోసల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. తనను ముట్టుకోవాలంటే రూ. 90 లక్షలు ఇవ్వాలని ఫస్ట్‌నైట్ రోజు భర్తను పెళ్లి కూతురు డిమాండ్ చేసిన ఘటన ఆగ్రాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీలోని జగదీష్‌పురకు చెందిన యువకుడికి, హత్రాస్ ప్రాంతానికి చెందిన యువతితో ఇటీవలే ఇరు కుటుంబాల అంగీకారంతో ఘనంగా వివాహం జరిగింది. పెళ్లి తంతు ముగియగానే ఫస్ట్‌నైట్‌కు రెడీ చేశారు కుటుంబ సభ్యులు. ఇక ఆత్రుతగా బెడ్‌రూమ్‌లోకి వెళ్లిన పెళ్లి కొడుకు వధువు ఊహించని ట్విస్ట్ ఇచ్చింది. తనను ముట్టుకోవాలంటే తను రూ. 90 లక్షలు ఇవ్వాలి షరతు పెట్టింది. అది విన్న పెళ్లి కొడుకు ఒక్కసారిగా షాక్ అయ్యాడు. అంత డబ్బు ఇవ్వడం సాధ్యం కాదని, అసలు డబ్బు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించాడు.దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పెళ్లి కూతురు వరుడితో గొడవకు దిగింది. గదిలోంచి గొడవ పడుతున్న శబ్ధాలు రావడంతో కుటుంబ సభ్యులంతా అక్కడి చేరుకున్నారు. దీంతో జరిగిన విషయాన్ని పెళ్లి కొడుకు కుటుంబ సభ్యులకు తెలియజేశాడు.వారంతా ఆమెను శాంతింపజేయడానికి ప్రయత్నించినప్పటికీ, ఆమె అస్సలు తగ్గలేదు. పైగా తన పుట్టింటి వారికి ఫోన్ చేసి, వరుడి కుటుంబ సభ్యులపై దాడి చేయమని ప్రోత్సహించినట్టు తెలుస్తోంది. దీంతో వరుడి కుటుంబ సభ్యులు ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.అయితే ఫిర్యాదులో వరుడి కుటుంబ సభ్యులు ఇలా పేర్కొన్నారు.. ఆమె భర్తను, అతని కుటుంబ సభ్యులను గదిలో వేసి లాక్ చేసిందని, తర్వాత గ్యాస్ సిలిండర్ పైపును తొలగించి అందరినీ చంపేయడానికి కూడా ప్రయత్నించిందని ఆరోపించారు. అయితే మొదట్లో కేసు నమోదు చేయడానికి పోలీసులు నిరాకరించారు. దీంతో వరుడి కుటుంబం కోర్టును ఆశ్రయించడంతో ఘటనపై విచారణ జరిపిన కోర్టు ఘటనపై కేసు నమోదు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.అయితే పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తులో పెళ్లి కూతురికి మొత్తం నిజాలు బయటపెట్టింది. తనకు ఈ పెళ్లి ఇష్టం లేదని, కేవలం డబ్బు కోసమే వివాహానికి ఒప్పుకున్నానని ఆమె నిర్మొహమాటంగా అంగీకరించింది. దీంతో ఆమెతో పాటు ఆమె కుటుంబ సభ్యులను పోలీసులకు అదుపులోకి తీసుకొని మరింత సమాచారం రాబడుతున్నారు

# కాకినాడ పోర్టు వద్ద పీడీఎస్ బియ్యం అక్రమ ఎగుమతి బహిర్గతం

**910 టన్నుల బాయిల్డ్ రైస్ సీజ్డ రూ.3.54 కోట్ల విలువ**

**మన దునియా,కాకినాడ:ఏప్రిల్ 15**

కాకినాడ యాంకరేజ్ పోర్టు పరిసరాల్లో పీడీఎస్ బియ్యం అక్రమ ఎగుమతి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర పౌర సరఫరా కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ఆధ్వర్యంలో పౌర సరఫరా, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో భారీ స్థాయిలో అవకతవకలు బయటపడ్డాయి.పోర్టు సమీపంలో భార్జీలు, రైల్వే వ్యాగన్‌లలో నిల్వ ఉన్న బియ్యాన్ని పరిశీలించిన అధికారులు, చెక్‌పోస్ట్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. బాయిల్డ్ రైస్, రా రైస్, రా బ్రోకెన్స్ ఎగుమతి విధానంపై వివరాలు సేకరించారు. టెక్నికల్ సిబ్బంది నమోదు చేసిన రికార్డులను సమీక్షించి సూచనలు ఇచ్చారు. తదుపరి మానస ఎంటర్‌ప్రైజెస్ గోదాం, స్వార్టెక్స్ ప్లాంట్లు, ఎన్‌డీఆర్ గోదాం, చిత్ర ఆగ్రో ఎగ్జిట్స్, కొవ్వూరి ఆనంద్ రెడ్డి నిర్వహిస్తున్న సార్టెక్స్ యూనిట్‌లలో తనిఖీలు చేపట్టారు. అక్కడ 10 లారీలలో బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించారు.శాంపిల్స్‌ను పరీక్షించగా బాయిల్డ్ రైస్‌లో ఫోర్టిఫైడ్ కెర్నల్స్ ఉన్నట్లు తేలింది. సాధారణంగా ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా సరఫరా చేసే బియ్యంలోనే ఇవి ఉంటాయని అధికారులు తెలిపారు. మిల్‌లోనూ ఇదే రకం బియ్యం నిల్వ ఉన్నట్లు నిర్ధారించారు.విచారణలో, ఒడిశా, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, అక్రమంగా విదేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు బయటపడింది.


భారీగా సీజ్

ఈ చర్యల్లో భాగంగా మొత్తం 910 టన్నుల బాయిల్డ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.10 లారీలలో 260 టన్నులు ప్లాంట్‌లో 650 టన్నులు మొత్తం విలువ సుమారు రూ. 3.54 కోట్లు ఉండగా, ఇందులో లారీల బియ్యం విలువ రూ. 1 కోటి వరకు ఉంటుందని అధికారులు తెలిపారు.జిల్లా పౌర సరఫరా అధికారి రుద్రరాజు సత్యనారాయణ రాజు తెలిపిన వివరాల ప్రకారం, అనాలసిస్ రిపోర్టుల కోసం నమూనాలు పంపించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి ఎగుమతి చేయడం నేరమని, బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.



# గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.



# ఈ పండ్లను పొరపాటున కూడా ఫ్రిడ్జ్‌లో పెట్టకండి..

రోజువారీ ఆహారంలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాక.. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే రోజూ తీసుకోవాల్సినవే. అయితే కొందరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ సహాయాన్ని తీసుకుంటారు. కానీ కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి. అంతేకాదు వాటి సహజమైన రుచి, నాణ్యత కూడా తగ్గిపోతుంది. వేసవిలో ఎక్కువగా కనిపించే పుచ్చకాయను చాలా మంది ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తారు. కానీ దీని తేమ, పోషక విలువలు గది ఉష్ణోగ్రతలోనే బాగుంటాయి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు ఇందులో ఉండే లైకోపిన్, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పని చేయలేకపోతాయి. అందువల్ల పుచ్చకాయను ఫ్రిడ్జ్ లో కాకుండా గది ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.మార్కెట్‌లో లభించే మామిడిపండ్లలో చాలా భాగం ఇథలీన్ వాయువుతో మగ్గించబడుతుంటాయి. అలాంటి పండ్లు ఫ్రిడ్జ్ లో ఉంచితే అవి త్వరగా నల్లబడిపోతాయి. మామిడి ఇంకా మగ్గని దశలో ఉంటే గది ఉష్ణోగ్రతే మంచి పరిష్కారం. పండని అవకాడోను ఫ్రిడ్జ్‌లో పెట్టినప్పుడు అది సమయానికి మగ్గకపోవచ్చు. కాస్త మగ్గిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచితే కొంతకాలం నిల్వ ఉంటుంది. కానీ రుచి మెత్తబడకుండా ఉండాలంటే గది ఉష్ణోగ్రతే మేలు చేస్తుంది.చల్లదనంలో ఉంచిన ద్రాక్ష పండ్లు తేమ కోల్పోయి త్వరగా వాడిపోతాయి. ఫలితంగా రుచి తగ్గిపోతుంది. దీని వల్ల చర్మం కఠినంగా మారి రుచి బాగా తగ్గిపోతుంది. సహజంగా మగ్గే అవకాశం ఉండే స్థలంలో ఉంచడం ఉత్తమం. అయితే పూర్తిగా మగ్గిన పైనాపిల్ ముక్కలను ఫ్రిడ్జ్‌లో తక్కువ సమయం ఉంచితే హానికరం కాదు. బాదం, జీడిపప్పు, కిస్మిస్ లాంటి డ్రైఫ్రూట్స్‌ను ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు అవి



తేమతో తడిసిపోతాయి. ఫలితంగా ఫంగస్ ఏర్పడి రుచి మారుతుంది. ఇవి పొడి ప్రదేశంలో గాలి చొరబడకుండా ఉండే డబ్బాలో ఉంచడం ఉత్తమం. పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదే. కానీ వాటిని ఎలా నిల్వ ఉంచుతున్నామనేది కూడా ముఖ్యం. కాబట్టి పండ్లు ఫ్రెష్‌గా, ఆరోగ్యకరంగా ఉండాలంటే వాటి లక్షణాలను బట్టి నిల్వ చేసే తీరు మార్చుకోవాలి.

# ఒత్తిడిని తగ్గించుకోవాలంటే ఏం చేయాలో తెలుసా?

ఈ రోజుల్లో ఉద్యోగ రీత్యా లేదా ప్రేమ, డబ్బు లేదా ఫ్యామిలీ పరంగా ఏదయినా కారణం చేత చాలామంది టెన్షన్ లేదా ఒత్తిడికి గురవుతారు. దీని వలన మన మానసిక ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి చిన్న దానికి ఎక్కువగా ఆలోచించడం వలన కూడా టెన్షన్, ఒత్తిడి వంటివి పెరుగుతాయి. మనం ఇతరులతో ఎలా మాట్లాడాలి వారు మనకు ఎలా స్పందిస్తారో ముందుగా ఊహించుకొని మనం అనుకున్న అంచానాలు రీచ్ అవ్వకపోయినా ఒత్తిడికి గురవుతారు. కాబట్టి మనం ప్రతి విషయంలో ఎలా జరిగిన దానిని స్వీకరించగలగాలి అంతేగాని దాని గురించి ఆలోచిస్తూ ఉండకూడదు. మన మూడ్ సరిగ్గా లేకపోయిన ఆ సమయంలో మనం తీసుకునే నిర్ణయాలు చెడుగా ఉంటాయి. దీని వలన మనం అవతలివారిలో నెగిటివిటీ ని పెంచిన వారమవుతాము. తరువాత మనం వారు మన గురించి ఏమి ఆలోచిస్తున్నారో అని అనుకుంటూ ఉంటాము ఇలా ఆలోచనలతో ఒత్తిడికి గురవుతాము. కాబట్టి మన మూడ్ బాగోలేనప్పుడు ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోవడమే మంచిది. లావుగా ఉన్నామని లేదా సన్నగా ఉన్నామని లేదా ఏదయినా మానసిక, శారీరక సమస్య వచ్చినా కొందరు చాలా బాధపడుతుంటారు. అంతే కానీ సమస్యకు పరిష్కారం వెతకరు. కాబట్టి మనం ఏదయినా సమస్య వచ్చినప్పుడు బాధపడకుండా దానికి పరిష్కారం వెతకాలి. ఈ మధ్య చాలామంది దానిలోనే సినిమాలు, సీరియళ్లు, షోస్ చూస్తున్నారు కాబట్టి దీని వలన మనం ఎక్కువ సమయం స్క్రీన్ మీద గడుపుతున్నారు. దీని వలన మెంటల్ హెల్త్ ఇష్యూస్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మనం లో సినిమాలు, సిరీస్ లు చూసేటప్పుడు మధ్యమధ్యలో బ్రేక్ ఇస్తూ ఉండాలి దాని వలన మన ఆరోగ్యానికి మంచిది. ఒత్తిడి వలన మనకు గుండె సమస్యలు, ఆస్తమా, హైపర్ టెన్షన్, జుట్టు రాలడం వంటి సమస్యలు వస్తాయి. ఒత్తిడిని, టెన్షన్ ను తగ్గించుకోవడానికి మనం మొదట ఎక్కువగా ఆలోచించడం తగ్గించు కోవాలి. ఇంకా యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండాలి. వీటి వలన రిలీఫ్ గా ఉంటుంది.



మన
దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# లక్నోతో మ్యాచ్: టాస్ గెలిచిన ఆర్సీబీ... ఇంపాక్ట్ ప్లేయర్‌గా కోహ్లీ

**లక్నోతో మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ తీసుకున్న ఆర్సీబీ**

**ఆర్సీబీ జట్టులోకి తిరిగి వచ్చిన పేసర్ జోష్ హేజిల్‌వుడ్**

**లక్నో సూపర్ జెయింట్స్ ఎటువంటి మార్పులు లేకుండా బరిలోకి**

**గత మ్యాచ్‌లో ముంబైపై నెగ్గిన ఆర్సీబీ, గుజరాత్‌తో ఓడిన లక్నో**

ఐపీఎల్ లో ఇవాళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ), లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్ కోసం ఆర్సీబీ ఒక మార్పు చేసింది. స్టార్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ తిరిగి జట్టులోకి రాగా, జాకబ్ డఫీకి విశ్రాంతినిచ్చింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగనున్నాడు. మరోవైపు, లక్నో సూపర్ జెయింట్స్ ఎటువంటి మార్పులు లేకుండానే ఆడుతోంది.టాస్ గెలిచిన అనంతరం ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ మాట్లాడుతూ, "మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇది మంచి సర్ఫేస్‌లా కనిపిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేసి, దాని ప్రయోజనాన్ని పొంది ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాలనుకుంటున్నాం. గత మ్యాచ్‌లో పిచ్‌పై చాలా గడ్డి ఉంది, కానీ ఈ వికెట్‌పై గడ్డి లేదు. ఇది బ్యాటింగ్‌కు మంచి ట్రాక్ అవుతుందని భావిస్తున్నా" అని తెలిపాడు.టాస్ ఓడినప్పటికీ ఎల్ఎస్‌జీ కెప్టెన్ రిషబ్ పంత్ ఆత్మవిశ్వాసంతో కనిపించాడు. "ఇది బ్యాటింగ్‌కు అనుకూలమైన మంచి వికెట్. ఇలాంటి పిచ్‌లపై ముందు బ్యాటింగ్ చేసినా, బౌలింగ్ చేసినా పెద్ద తేడా ఉండదు. అంతిమంగా మేం మెరుగైన క్రికెట్ ఆడటమే ముఖ్యం. ఒక జట్టుగా మేం పుంజుకుని, మా పాత్రలకు న్యాయం చేయాలి. ప్రతి ఒక్కరూ జట్టు కోసం మ్యాచ్ గెలిపించే ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నాం" అని పేర్కొన్నాడు.ఈ మ్యాచ్‌కు ఆర్సీబీ మంచి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. గత మ్యాచ్‌లో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్‌పై 57 పరుగుల భారీ తేడాతో గెలిచింది. మరోవైపు, లక్నో తన సొంతగడ్డపై గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమి పాలైంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆర్సీబీ మూడో స్థానంలో ఉండగా, ఈ మ్యాచ్ గెలిచి అగ్రస్థానానికి చేరాలని చూస్తోంది. నాలుగు మ్యాచ్‌లలో రెండు విజయాలతో లక్నో ఏడో స్థానంలో కొనసాగుతోంది.ఇరు జట్ల మధ్య ముఖాముఖి పోరులో ఆర్సీబీ స్పష్టమైన ఆధిపత్యం కనబరుస్తోంది. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌లలో బెంగళూరు నాలుగు విజయాలు సాధించగా, లక్నో కేవలం రెండు మ్యాచ్‌లలోనే గెలిచింది. 2025 సీజన్‌లో చివరిసారిగా ఈ రెండు జట్లు తలపడినప్పుడు కూడా, ఆర్సీబీ ఆరు వికెట్ల తేడాతో సునాయాసంగా విజయం సాధించడం గమనార్హం.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: ఫిలిప్ సాల్ట్, దేవదత్ పడిక్కల్, రజత్ పటీదార్ (కెప్టెన్), టిమ్ డేవిడ్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్య, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ.లక్నో సూపర్ జెయింట్స్: మిచెల్ మార్ష్, ఐడెన్ మార్క్‌రమ్, రిషబ్ పంత్ (కెప్టెన్/వికెట్ కీపర్), ఆయుష్ బదోని, నికోలస్ పూరన్, అబ్దుల్ సమద్, ముకుల్ చౌదరి, మహ్మద్ షమీ, అవేష్ ఖాన్, దిగ్వేష్ సింగ్ రాఠీ, ప్రిన్స్ యాదవ్.




## రోహిత్ శర్మ హెల్త్ రిపోర్ట్.. ఆడే విషయంలో తుది నిర్ణయాన్ని రోహిత్ శర్మకే వదిలేసిన మేనేజ్మెంట్!




**గత ఆదివారం ఆర్సీబీతో మ్యాచ్ సందర్భంగా గాయపడ్డ రోహిత్**

**కండరాలకు తీవ్ర గాయం లేనట్టుగా రిపోర్ట్**

**రేపు పంజాబ్ కింగ్స్ తో ఆడటంపై అనుమానం**

ఆదివారం (ఏప్రిల్ 13) ఐపీఎల్ లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తుండగా స్టార్ బ్యాట్స్ మెన్ కుడి హ్యామ్‌స్ట్రింగ్ (ఝఎరతీఅఅస్త్ర) గాయానికి గురై, రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. తాజాగా రోహిత్ మెడికల్ రిపోర్టులు వెలువడ్డాయి. ఆదివారం రాత్రి నిర్వహించిన ప్రాథమిక స్కాన్ రిపోర్ట్స్‌లో రోహిత్ కండరాలకు ఎలాంటి తీవ్రమైన గాయం లేదా చీలిక (ఎఝతీ) ఉన్నట్లు ఆధారాలు లభించలేదు. ఇది ముంబై అభిమానులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. అయితే, ఈ నివేదిక ఇంకా అసంపూర్తిగా ఉందని, కండరాల పట్టివేత (౯తీఝఅఅ) లేదా ఇతర అంతర్గత సమస్యలను గుర్తించడానికి మరికొన్ని పరీక్షలు అవసరమని వైద్య బృందం భావిస్తోంది.మరోవైపు, నిన్న జరిగిన జట్టు ప్రాక్టీస్ సెషన్స్‌కు రోహిత్ శర్మ హాజరుకాలేదు. గాయం తీవ్రత పెరగకుండా జాగ్రత్తగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆయన ప్రాక్టీస్‌కు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. రేపు వాంఖడే స్టేడియంలో పంజాబ్ కింగ్స్ తో జరగబోయే మ్యాచ్‌లో రోహిత్ ఆడటంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. రోహిత్ ప్రాముఖ్యత దృష్ట్యా, పంజాబ్ మ్యాచ్‌లో ఆయనను ఆడించి రిస్క్ తీసుకోవడం కంటే, విశ్రాంతినివ్వడమే ఉత్తమమని మేనేజ్మెంట్ భావిస్తోంది. అయితే, తాజా సమాచారం ప్రకారం, ఈ మ్యాచ్‌లో ఆడాలా? వద్దా? అనే దానిపై తుది నిర్ణయాన్ని మేనేజ్మెంట్ రోహిత్ శర్మకే వదిలేసింది. పూర్తి రిపోర్టులు వచ్చిన తర్వాత రోహిత్ తన శారీరక ఫిట్‌నెస్‌ను బట్టి నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. ఈ ఐపీఎల్ సీజన్‌లో రోహిత్ శర్మ ఇప్పటివరకు 4 మ్యాచ్‌ల్లో 137 పరుగులు చేశాడు. కేకేఆర్‌పై 78 పరుగులతో అద్భుత ఫామ్‌లో ఉన్న రోహిత్, కీలకమైన సమయంలో గాయపడటం ముంబై జట్టుకు కొంత ఆందోళన కలిగించే విషయమే. బీసీసీఐ మెడికల్ టీమ్ కూడా టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఆయన ఫిట్‌నెస్‌ను నిశితంగా గమనిస్తోంది.

## కెప్టెన్ అజింక్యా రహానేకు డబుల్ ట్రబుల్.. ఓటమికి తోడు రూ.12 లక్షల జరిమానా!

**వరుస ఓటములతో సతమతమవుతున్న కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే**

**చెన్నైతో మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్‌కు రూ.12 లక్షల జరిమానా**

**ఈ సీజన్‌లో కోల్‌కతాకు ఇది తొలి తప్పిదం అని తెలిపిన ఐపీఎల్ కౌన్సిల్**

**ఐపీఎల్ 2026లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవని కోల్‌కతా**

ఐపీఎల్ 2026 సీజన్‌లో వరుస ఓటములతో సతమతమవుతున్న కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కెప్టెన్ అజింక్యా రహానేకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఐపీఎల్ నిర్వాహకులు రూ.12 లక్షల భారీ జరిమానా విధించారు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచ్‌లలో ఒకటి వర్షం కారణంగా రద్దు కాగా, నాలుగింట కేకేఆర్ ఓటమి పాలవడం గమనార్హం. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో రహానే సేన నిర్ణీత సమయంలో ఓవర్లు పూర్తి చేయడంలో విఫలమైంది. ఇది ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడమేనని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ పేర్కొంది. ఈ సీజన్‌లో కేకేఆర్ జట్టుకు ఇది మొదటి తప్పిదం కావడంతో కెప్టెన్ రహానేకు రూ.12 లక్షల జరిమానాతో సరిపెట్టినట్లు ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, చెన్నై బౌలర్లు నూర్ అహ్మద్ మూడు వికెట్లతో, అన్షుల్ కంబోజ్ రెండు వికెట్లతో చెలరేగడంతో కోల్‌కతా మరో ఓటమిని మూటగట్టుకుంది. ఈ విజయంతో చెన్నై జట్టు ఈ సీజన్‌లో రెండో గెలుపును నమోదు చేసుకుని, 4 పాయింట్లతో పట్టికలో ఎనిమిదో స్థానానికి చేరింది. మరోవైపు ఒక్క విజయం కూడా లేకుండా రహానే నాయకత్వంలోని కోల్‌కతా జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది.



# అదరగొట్టిన బ్యాటర్లు, బౌలర్లు.. కోల్‌కతాను చిత్తు చేసిన చెన్నై

**కేకేఆర్‌పై 32 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ ఘన విజయం**

**మూడు కీలక వికెట్లతో కోల్‌కతా పతనాన్ని శాసించిన నూర్ అహ్మద్**

**బ్యాటింగ్‌లో రాణించిన సంజూ శాంసన్, ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్**

**లక్ష్య ఛేదనలో తడబడిన కోల్‌కతా.. విఫలమైన టాపార్డర్**

**ఈ సీజన్‌లో చెన్నైకి ఇది వరుసగా రెండో గెలుపు**

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జోరు కొనసాగిస్తోంది. చెపాక్‌లోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)పై 32 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌లో రాణించి 192 పరుగుల భారీ స్కోరు సాధించిన చెన్నై, ఆ తర్వాత బౌలింగ్‌లోనూ అదరగొట్టింది. ముఖ్యంగా స్పిన్నర్ నూర్ అహ్మద్ (3/21), పేసర్ అన్షుల్ కంబోజ్ (2/32) అద్భుత ప్రదర్శనతో కేకేఆర్‌ను 160/7 స్కోరుకే పరిమితం చేశారు. ఈ విజయంతో చెన్నై వరుసగా రెండో గెలుపును నమోదు చేయగా, కేకేఆర్ ఈ సీజన్‌లో ఇంకా బోణీ కొట్టలేదు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న చెన్నైకి యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే అదిరిపోయే ఆరంభాన్నిచ్చాడు. కేవలం 17 బంతుల్లోనే 38 పరుగులు చేసి కేకేఆర్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆ తర్వాత సంజూ శాంసన్ (48), డెవాల్డ్ బ్రెవిస్ (41) కీలక ఇన్నింగ్స్‌లతో స్కోరు బోర్డును పరుగెత్తించారు. మధ్యలో కేకేఆర్ బౌలర్లు నరైన్, వరుణ్ చక్రవర్తి కట్టడి చేసే ప్రయత్నం చేసినా, చెన్నై బ్యాటర్లు దూకుడుగా ఆడి నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగుల భారీ స్కోరు సాధించారు.193 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేకేఆర్ ఛేదన ఏ దశలోనూ సాఫీగా సాగలేదు. సునీల్ నరైన్‌తో ఓపెనింగ్ ప్రయోగం చేసినా అది ఫలించలేదు. రెండో ఓవర్‌లోనే అన్షుల్ కంబోజ్.. ఫిన్ అలెన్‌ను ఔట్ చేసి చెన్నైకు తొలి బ్రేక్ ఇచ్చాడు. పవర్‌ప్లేలోనే నరైన్‌ను ఖలీల్ అహ్మద్ పెవిలియన్ పంపడంతో కేకేఆర్ 36/2తో కష్టాల్లో పడింది. అజింక్యా రహానే, అంగ్‌క్రిష్ రఘువంశీ కాసేపు ప్రతిఘటించినా, మిడిల్ ఓవర్లలో చెన్నై స్పిన్నర్లు విజృంభించారు.ముఖ్యంగా ఆఫ్ఘన్ స్పిన్నర్ నూర్ అహ్మద్ తన మాయాజాలంతో మ్యాచ్‌ను పూర్తిగా చెన్నై వైపు తిప్పేశాడు. కీలక సమయంలో రహానేను ఔట్ చేసిన నూర్, ఆ తర్వాత ఒకే ఓవర్‌లో కామెరాన్ గ్రీన్ (గోల్డెన్ డకౌట్), రింకూ సింగ్‌లను పెవిలియన్ చేర్చి కేకేఆర్ పతనాన్ని శాసించాడు. దీంతో 91 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కోల్‌కతా ఓటమి అంచున నిలిచింది. చివర్లో రమణ్‌దీప్ సింగ్ (23 బంతుల్లో 35), రోవ్‌మన్ పావెల్ (22 బంతుల్లో 31 నాటౌట్) పోరాడినా అప్పటికే ఆలస్యమైంది. కంబోజ్.. రమణ్‌దీప్‌ను ఔట్ చేసి కేకేఆర్ ఆశలకు గండికొట్టాడు. చివరకు కేకేఆర్ 160/7 స్కోరుకే పరిమితమైంది. దీంతో చెన్నై 32 రన్స్ తేడాతో కోల్‌కతాను చిత్తు చేసింది. కేకేఆర్ కు ఈ సీజన్‌లో ఇది నాలుగో ఓటమి.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



## రూ. 3000 కోట్ల క్లబ్‌లో 'ధురంధర్' ఫ్రాంచైజీ.. బాహుబలి, పుష్పలను వెనక్కి నెట్టి చారిత్రక రికార్డ్!

బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' ఫ్రాంచైజీ భారత సినీ చరిత్రలో ఒక అరుదైన మైలురాయిని అందుకుంది. రెండు భాగాలుగా వచ్చిన ఈ సిరీస్, ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద రూ. 3000 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన తొలి భారతీయ ఫ్రాంచైజీగా చరిత్ర సృష్టించింది. ఈ క్రమంలో రాజమౌళి రూపొందించిన 'బాహుబలి', ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప' ఫ్రాంచైజీలను అధిగమించడం విశేషం.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం 'ధురంధర్' మొదటి భాగం ప్రపంచవ్యాప్తంగా రూ. 1,307.35 కోట్లు వసూలు చేయగా, ఇటీవలే విడుదలై నెల రోజులు పూర్తి చేసుకోబోతున్న 'ధురంధర్: ది రివెంజ్' ఇప్పటివరకు రూ. 1,712 కోట్లకు పైగా రాబట్టింది. దీంతో రెండు చిత్రాల మొత్తం వసూళ్లు రూ. 3,019.35 కోట్లకు చేరాయి. ఇదే సమయంలో 'బాహుబలి' ఫ్రాంచైజీ రూ. 2,438 కోట్లు, 'పుష్ప' ఫ్రాంచైజీ రూ. 2,092.20 కోట్ల వసూళ్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న 'ధురంధర్: ది రివెంజ్' చిత్రం ఒక్కటే 27 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 1,727.93 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. ఇందులో భారతదేశంలో గ్రాస్ వసూళ్లు రూ. 1,311.68 కోట్లు కాగా, ఓవర్సీస్‌లో రూ. 416.25 కోట్లు ఉన్నాయి. ఈ చిత్రం విడుదలైన తొలి 11 రోజుల్లోనే మొదటి భాగం లైఫ్‌టైమ్ కలెక్షన్లను అధిగమించి సత్తా చాటింది.ఈ ఘనతపై ప్రముఖ ట్రేడ్ విశ్లేషణ సంస్థ శాక్‌నిల్క్ నివేదిక స్పందిస్తూ... "ఈ రూ. 3000 కోట్ల మైలురాయి కేవలం ఒక సంఖ్య కాదు. భారతీయ ఫ్రాంచైజీలను ప్రపంచ వేదికపై చూసే దృష్టికోణంలో వచ్చిన మార్పుకు ఇది సంకేతం. ఇప్పటివరకు భారతీయ సినిమా ఎన్నో బ్లాక్‌బస్టర్లను అందించింది. కానీ, ప్రపంచంలోని అతిపెద్ద ఫిల్మ్ సిరీస్‌లతో పోటీపడగల సత్తా మన కథలకు ఉందని ధురంధర్ నిరూపించింది" అని పేర్కొంది.గల్ఫ్ దేశాలు, చైనాలో విడుదల కాకుండానే ఈ స్థాయి వసూళ్లు సాధించిన తొలి భారతీయ చిత్రంగా కూడా 'ధురంధర్ 2' నిలిచింది. రణ్‌వీర్ సింగ్‌తో పాటు అర్జున్ రాంపాల్, ఆర్. మాధవన్, సంజయ్ దత్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు.

## రామ్ చరణ్ 'పెద్ది' జూన్‌కు వాయిదా.. కారణమేంటో చెప్పిన మేకర్స్

రామ్ చరణ్ 'పెద్ది' సినిమా విడుదల మరోసారి వాయిదా ఏప్రిల్ 30కి బదులుగా జూన్‌లో ప్రేక్షకుల ముందుకు పోస్ట్ ప్రొడక్షన్ పనుల కోసం అదనపు సమయం అవసరమని ప్రకటన ఒక్క పాట మినహా సినిమా టాకీ పార్ట్ షూటింగ్ పూర్తి అద్భుతమైన థియేటర్ అనుభవం కోసమే ఈ నిర్ణయమన్న చిత్రబృందం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది' విడుదల మరోసారి వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఏప్రిల్ 30న విడుదల కావాల్సిన ఈ సినిమాను జూన్ నెలలో రిలీజ్ చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ బుధవారం అధికారికంగా ప్రకటించింది.సినిమాకు సంబంధించిన టాకీ పార్ట్ మొత్తం పూర్తయిందని, కేవలం ఒక పాట చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉందని చిత్రబృందం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే సినిమా ఎడిట్ ప్రింట్ చూసుకున్నామని, అవుట్‌పుట్ పట్ల చాలా సంతోషంగా ఉన్నామని పేర్కొంది. "ప్రేక్షకులకు అత్యుత్తమ థియేటర్ అనుభవాన్ని అందించాలనేదే మా లక్ష్యం. అద్భుతమైన కంటెంట్‌ను అంతే గొప్పగా ముస్తాబు చేసేందుకు, పోస్ట్ ప్రొడక్షన్, టెక్నికల్ టీమ్స్‌కు మరికొంత సమయం ఇవ్వాలనుకుంటున్నాం. వారి నైపుణ్యంతో సినిమాను పరిపూర్ణంగా తీర్చిదిద్దేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని నిర్మాతలు వివరించారు. సినిమా పాటలు, గ్లింప్స్‌కు వస్తున్న అద్భుతమైన స్పందనకు ధన్యవాదాలు తెలిపిన చిత్రబృందం, అభిమానుల సహకారానికి కృతజ్ఞతలు చెప్పింది. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రానికి ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జూన్‌లో కచ్చితమైన విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ స్పష్టం చేశారు.






## విష్ణుప్రియకు కాసులు కురిపించిన వివాదం.. ఫిర్యాదుతో అమాంతం పెరిగిన ఆదాయం!

డిజిటల్ మీడియా యుగంలో నెగెటివ్ పబ్లిసిటీ కూడా ఒక్కోసారి పాజిటివ్ ఫలితాలను ఇస్తుందనడానికి తాజా ఉదాహరణగా నిలుస్తున్నారు బుల్లితెర నటి, బిగ్‌బాస్ ఫేమ్ విష్ణుప్రియ భీమినేని. అశ్లీల కంటెంట్‌ను ప్రోత్సహిస్తున్నారంటూ ఆమెపై నమోదైన పోలీస్ కేసు, నైతికంగా ఆమెను ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో చేసినప్పటికీ, ఆర్థికంగా మాత్రం ఊహించని రీతిలో కలిసొచ్చింది. ఈ వివాదం కారణంగా ఆమె నెలవారీ ఆదాయం ఏకంగా రూ.11 లక్షలకు పైగా పెరగడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. విష్ణుప్రియ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ప్రత్యేకమైన వీడియోల కోసం నెలకు రూ.399 చొప్పున సబ్‌స్క్రిప్షన్ ఫీజు వసూలు చేస్తున్నారు. ఆమెపై విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు అందకముందు, ఆమెకు 1,892 మంది సబ్‌స్క్రైబర్లు ఉండేవారు. దీని ద్వారా ఆమెకు నెలకు సుమారు రూ.7.18 లక్షల ఆదాయం వచ్చేది. అయితే, ఎప్పుడైతే ఆమెపై ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) నేతలు ఫిర్యాదు చేశారో, ఈ వార్త మీడియాలో ప్రముఖంగా ప్రసారమైంది. దీంతో ఆమె అప్‌లోడ్ చేసే కంటెంట్‌లో ఏముందో చూడాలనే ఆసక్తి నెటిజన్లలో ఒక్కసారిగా పెరిగింది. ఫలితంగా, కొద్ది రోజుల్లోనే ఆమె సబ్‌స్క్రైబర్ల సంఖ్య 4,832కు చేరింది. తద్వారా ఆమె నెలవారీ ఆదాయం ఇప్పుడు రూ.18.36 లక్షలకు పైగా చేరింది. అంటే, కేవలం ఈ వివాదం వల్ల ఆమె సంపాదనలో రూ.11 లక్షలకు పైగా పెరుగుదల కనిపించింది.శనివారం విజయవాడ సూర్యారావుపేటలోని సైబర్ క్రైమ్ పోలీసులకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. సాయికుమార్ ఫిర్యాదు చేశారు. విష్ణుప్రియ డబ్బుల కోసం యువతను తప్పుదోవ పట్టించేలా అర్ధనగ్న వీడియోలు పోస్ట్ చేస్తున్నారని, ఆమె ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తక్షణమే బ్లాక్ చేయాలని డిమాండ్ చేశారు. సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన సెలబ్రిటీలు ఇలాంటి పనులు చేయడం సరికాదని వారు విమర్శించారు. అయితే, నైతిక విలువలను కాపాడాలనే ఉద్దేశంతో చేసిన ఈ ఫిర్యాదు, పరోక్షంగా విష్ణుప్రియకు ఉచిత ప్రచారంగా మారింది. ఒక విషయాన్ని ఎంతగా అడ్డుకోవాలని ప్రయత్నిస్తే, దానిపై జనంలో అంతగా ఆసక్తి పెరుగుతుందనే 'స్ట్రీసాండ్ ఎఫెక్ట్' ఇక్కడ స్పష్టంగా పనిచేసింది. మొత్తంగా ఈ సంఘటన, విమర్శలే పెట్టుబడిగా మారి నెగెటివ్ పబ్లిసిటీ కూడా సానుకూల ఫలితాలను ఇవ్వగలదని నిరూపించింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com